గడపగడపకూ సంక్షేమ లబ్ధి

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- అచ్చియ్యపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం


సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం : గడపగడపకూ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని అచ్చియ్యపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నట్లు ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్నారని చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సుపరిపాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్ రావు, పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు పొడియం లక్ష్మి, కుంజా దుర్గమ్మ, మడకం రామలక్ష్మి, తెల్లం వెంకాయమ్మ, పెడకం విజయలక్ష్మి, బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్న బాబు, ఎంపీటీసీలు మొడియం వెంకమ్మ, గాలి దుర్గారావు, ఈఓపీఆర్‌డీ ఎం. శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ, ఆర్‌ఐ లక్ష్మి, ఎస్సై ఎం.జయబాబు, ఎస్ఎస్‌పీ వెంకట్రావు, పెంటపాటి శ్రీను, సోడెం సుధాకర్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటా

వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి రామతులసి


ఎమ్మెల్యే బాలరాజును సన్మానిస్తున్న రామతులసి, స్థానిక ప్రజాప్రతినిధులు

బుట్టాయగూడెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి తాను ఎన్నటికీ రుణపడి ఉంటానని బుట్టాయగూడెం మండల జెడ్పీటీసీ సభ్యురాలు, వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జిగా నియమితురాలైన మొడియం రామతులసి అన్నారు. మండలంలోని అచ్చియ్యపాలెంలో ఆమె ఎమ్మెల్యే తెల్లం బాలరాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను జోనల్ ఇన్‌చార్జిగా నియమించినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బాలరాజును ఘనంగా సన్మానించారు. అనంతరం రామతులసి మాట్లాడుతూ మారుమూల కుగ్రామంలో గృహిణిగా ఉన్న తనను జెడ్పీటీసీగా గెలిచే అవకాశాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలరాజు ఇచ్చారని అన్నారు. తన సేవలను గుర్తించి కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు సంబంధించి పార్టీ జోనల్ ఇన్‌చార్జిగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నానని చెప్పారు. సర్పంచ్‌లు కుంజా వెంకటేశ్వరరావు, కుంజా దుర్గమ్మ, బన్నే బుచ్చిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారిని గుర్తించి ఉన్నత పదవులు ఇస్తుండడం హర్షణీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం బాలరాజును గెలిపించుకునేందుకు సమష్టిగా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, పెడకం విజయలక్ష్మి, ఎంపీటీసీలు మొడియం వెంకమ్మ, గాలి దుర్గారావు, నాయకులు తెల్లం దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన


శ్రీనివాసపురంలో రహదారి నిర్మాణ పనులు

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని శ్రీనివాసపురం నుంచి ములగలంపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంగళవారం ఈ పనులను సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తుందన్నారు. ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, వార్డు సభ్యులు జె.శ్రీను, వి.శివాజీ, నాగార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు పోల్నాటి రాజా, పోల్నాటి నాని పాల్గొన్నారు.

కడెమ్మ కాలువ పూడికతీత పనుల ప్రారంభం


కడెమ్మకాలువ పూడిక తీత పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుమతి

పోలవరం రూరల్ : కొండ కాలువల నీరు కడెమ్మ స్లూయిజ్ ద్వారా గోదావరి నదిలోకి చేరే విధంగా కడెమ్మ కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. స్లూయిజ్ నుంచి ఎగువ ప్రాంతంలో కొంత మేర ప్రాజెక్టు ప్రాంతంలో మట్టి డంపింగ్ చేసిన ప్రదేశంలో ఈ కాలువ వెడల్పు, లోతు చేసే పనులు చేపట్టారు. భారీ వర్షాల సమయంలో డంపింగ్‌యార్డు మట్టి జారిపోయి కాలువ పూడిపోయింది. నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో కొండకాలువల నీరు గోదావరి నదిలోకి చేరే పరిస్థితి కానరాకుంది. దీంతో సమీపంలోని పొలాలు వర్షాకాలంలో తరచూ ముంపునకు గురవుతున్నాయి. ఈ పరిస్థితిని ఇటీవల పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు దృష్టికి పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తీసుకువెళ్లారు. మంత్రి అంబటి ఆదేశాల మేరకు మేఘ ఇంజనీరింగ్‌సంస్థ, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో యంత్రాలతో కాలువ వెడల్పు, లోతు చేసే పనులు చేపట్టారు. కాలువ పూడికతీత పనులను తహసీల్దార్ బి.సుమతి మంగళవారం పరిశీలించారు. ఎంతమేర పనులు చేస్తున్నారు, నీరు స్లూయిజ్ ద్వారా గోదావరి నదిలోకి చేరే పరిస్థితి ఉందా లేదా అనే విషయాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఆమె వెంట డీటీ కాజా రమేష్ ఉన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా కన్నం హనుమంతరావు, కార్యదర్శిగా కొండపల్లి పండు, కోశాధికారిగా కాకర్ల వీరభద్రరావు, ఎన్నికయ్యారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా పంతగాని వెంకన్న వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అట్లూరి సురేష్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జోన్ చైర్మన్ పంతగాని వెంకన్న, డీసీలు మద్దిపాటి నాగేశ్వరరావు, అట్లూరి సురేష్, ఉక్కుర్తి సీతారాములు మాట్లాడుతూ సేవా రంగంలో అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్‌కు విశిష్ట స్థానం ఉందన్నారు. నూతన కార్యవర్గం సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్షుడు భవిరిశెట్టి మురళి, కార్యదర్శి నంబూరి రామచంద్ర రాజు, కోశాధికారి కొండపల్లి పండు, నాయకులు దాసరి శేషకుమార్, నంగులూరి జగత్ కుమార్ పాల్గొన్నారు.

చింతలపూడి అభివృద్ధికి చర్యలు


చింతలపూడిలో రైతు బజారును పరిశీలిస్తున్న నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

చింతలపూడి : చింతలపూడి పట్టణ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు నూజివీడు సబ్ కలెక్టర్, నగర పంచాయతీ ప్రత్యేక అధికారి ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతు బజారును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీలను పరిశీలించి డ్రెయిన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు కలిసి సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పట్టణ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆయన వెంట నగర పంచాయతీ కమిషనర్ ఎస్.రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

మత్స్యావతారంలో..



ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి దత్తత దేవాలయమైన లక్ష్మీపురంలోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ, వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా తొలిరోజున జగన్నాథుడు ఆలయ కల్యాణ మండపంలో మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శంఖు, చక్రాలను ధరించి, గధాధారియై భక్తులకు అభయహస్తాన్ని ప్రసాదిస్తున్నట్టున్న అవతారం భక్తులకు కనువిందు చేసింది. ఈనెల 29 వరకు రోజుకో విశేష అలంకారంలో దర్శనమిచ్చే స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ ఎం.విజయరాజు కోరారు.

గోవులను తరలిస్తున్న వాహనం సీజ్

జంగారెడ్డిగూడెం : గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై ఎం.సాగర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, కొయ్యలగూడెం వైపు నుంచి జీలుగుమిల్లి వైపు వెళుతున్న లారీలో 40 ఆవులను తరలిస్తుండాన్ని గుర్తించారు. అనుమతులు లేకుండా హైదరాబాద్‌లోని కబేళాకు గోవులను రవాణా చేస్తుండడంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, లారీని సీజ్ చేశారు. గోవులను రాజమండ్రి గోశాలకు తరలించారు.

వ్యాన్‌ను ఢీకొన్న కారు

కొయ్యలగూడెం : జాతీయ ప్రధాన రహదారిపై బయ్యన్నగూడెం సెంటర్లో మంగళవారం ఉదయం ట్రక్కు ఆటోను వెనకనుంచి ఓ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులోని వారికి స్వల్ప గాయాలయ్యాయని తెలిసింది. సుబ్బారాయుడు గుడి మొదలుకొని చింతల రోడ్డు వరకు వాహనాలు అత్యంత వేగంతో దూసుకుపోతున్నాయని, వీటి నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నీట్ విజేతకు లయన్స్ క్లబ్ సత్కారం


హేమ వైష్ణవిని సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

జంగారెడ్డిగూడెం : ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 115 వ ర్యాంకు సాధించిన విద్యార్థిని గంట హేమ వైష్ణవిని, ఆమె తల్లిదండ్రులను జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పంతగాని వెంకన్న మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో 720 మార్కులకు గాను 705 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 115 వ ర్యాంకు సాధించిన హేమ వైష్ణవి జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు భవిరిశెట్టి మురళి, నంబూరు రామచంద్రరాజు, కొండపల్లి పండు, నాయకులు అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, ఉక్కుర్తి సీతారాం, దాసరి శేష్ కుమార్, రాజాన పండు, నంగులూరి జగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు పెద్ద పీట వేసిన సీఎం జగన్


చింతలపూడి : రాఘవాపురం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థికి ప్రశంసా పత్రం అందచేస్తున్న దృశ్యం


జంగారెడ్డిగూడెం : గరుడపక్షి యూపీ స్కూల్‌లో జగనన్న విద్యాకానుకను పంపిణీ చేస్తున్న దృశ్యం


టి.నర్సాపురం : బొర్రంపాలెం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించిన దృశ్యం

చింతలపూడి : రాష్ట్రంలో 43 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం విద్యా కానుక కింద 11 వందల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్ అన్నారు. మండలంలోని రాఘవాపురం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం ప్రియదర్శిని అధ్యక్షతన మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించి పురస్కారాలను అందచేశారు. నియోజకవర్గంలో 579 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన అడ్డూరి జయ స్పందన, 578 మార్కులు సాధ/ంచిన మలిశెట్టి పార్థవి, 562 మార్కులు సాధ/ంచిన కొండా హితేష్ వర్మలకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రౌన్ మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాడు-నేడు పథకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల స్వరూపమే మార్చివేశారని కొనియాడారు. ఎంపీపీ డా.రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో సీఎం జగన్ విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి పథకాలతో విద్యార్థులకు బంగారు బాట వేశారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వజ్ర కిషోర్, ఎంపీటీసీ సువార్త వర్మ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, వైఎస్సార్ సీపీ నాయకులు గిరి భోగారావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారని 1వ వార్డు కౌన్సిలర్ ఎం.రమణ సత్యనారాయణ అన్నారు. జంగారెడ్డిగూడెం 1వ వార్డు గరుడపక్షి నగర్ యూపీ స్కూల్‌లో మంగళవారం జగనన్న విద్యాకానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్య తదితర ఎన్నో పథకాలు అమలు చేసి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు విద్యాసామాగ్రిని సైతం జగనన్న విద్యాకానుక పేరుతో ఉచితంగా అందిస్తూ సీఎం ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ఎం.సత్యనారాయణ, సోషల్ వర్కర్ నెలప్రోలు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

టి.నరసాపురం : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని జెడ్పీటీసీ సామంతపూడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎంఈవో టి.రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఆలీ, విద్యాకమిటీ చైర్మన్ పరసా శ్రీను, తోట గంగాధర్ రావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కుక్కునూరు : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కుక్కునూరు పాత ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రామాలయంలో జలాభిషేకం


జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం రూరల్ : వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ లక్కవరంలోని రామాలయంలో మంగళవారం జలాభిషేకం నిర్వహించారు. 1,108 బిందెల జలాలతో రైతులు, మహిళలు గర్భగుడిలో ఉన్న స్వామి వారికి జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


ఎమ్మెల్యే వెంకట్రావును కలిసిన తహసీల్దార్ సతీష్

ద్వారకాతిరుమల: మండలంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ పాట్టూరి సతీష్‌కు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సూచించారు. ద్వారకాతిరుమల మండల నూతన తహసీల్దార్‌గా సతీష్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఎమ్మెల్యే తలారిని దేవరపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకేను అందజేశారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం


దాత దంపతులకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ కార్యాలయ గుమస్తా బాలు

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రాజమండ్రికి చెందిన తాళ్లూరి వీరలక్ష్మి నారాయణ మంగళవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన సతీసమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాత దంపతులకు కార్యాలయ గుమస్తా గోపా బాలు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

విద్యతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యం


విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసిన దృశ్యం

కొయ్యలగూడెం : విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడంతోపాటు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజవరం పంచాయతీ గంగవరం గ్రామంలో గ్రామ కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ఆమె మంగళవారం పాల్గొన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పోషకాలతో కూడిన రాగిజావను తప్పక తీసుకోవాలని కోరారు. సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, మాజీ సర్పంచ్ పాముల నాగముని స్వామి, సచివాలయ కన్వీనర్ కుర్రు నాగబాబు, మాజీ ఎంపీటీసీ తమ్మిర్శి బ్రహ్మయ్య, తాతా రావు తదితరులు పాల్గొన్నారు.

ఆణిముత్యాలకు సత్కారం

లింగపాలెం : సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి విద్యార్థుల చదువుకోసం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ నేతలు కోటగిరి ధీరాజ్ కృష్ణ, బి.ప్రభాకరరెడ్డి అన్నారు. మంగళవారం శింగగూడెం హైస్కూల్‌లో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను నాయకులు అందజేశారు. హెచ్ఎం శ్రీధర్, పార్టీ నాయకులు కలకొండ పురుషోత్తం, శావా రాజేష్, కొప్పుల వెంకటేశ్వరరావు, వి.దుర్గయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్నాథ బలభద్రులకు ప్రత్యేక పూజలు


విశేష అలంకరణలో మూర్తుల మూలవిరాట్ విగ్రహాలు

కొయ్యలగూడెం : అచ్యుతాపురం గ్రామం సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు చరణ్ దాస్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ బలభద్ర, సుభద్ర మూర్తుల మూలవిరాట్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరీలోని కొయ్యతో కూడిన మూలవిరాట్ విగ్రహాల మాదిరిగా అచ్యుతాపురం గ్రామంలోని విగ్రహాలు ఉండటం ఇక్కడి విశేషం. పూరీ జగన్నాథ రథయాత్ర నేపథ్యంలో ఇక్కడ జగన్నాథుడికి వూంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు.

విద్యార్థినికి అభినందనలు


విద్యార్థినికి నగదు బహుమతి అందజేసి సత్కరిస్తున్న కళాశాల సిబ్బంది, దాతలు

కామవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వాకా అలేఖ్య నన్నయ యూనివర్సిటీ స్థాయిలో 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కె.రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించారు. ఆమెకు ప్రోత్సాహకంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయబాబు రూ.2000, కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి సాయిన కనకరాజు రూ.4500, ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు రూ.2000 అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్లు, మానవత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూవివాదాలకు చెక్


చింతంపల్లి గ్రామంలో ఎఫ్ఎంబీ మ్యాప్‌ను ప్రదర్శిస్తున్న దృశ్యం

చింతలపూడి : భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి జగనన్న భూరక్ష పథకం దోహదం చేస్తుందని సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు అన్నారు. మండలంలోని చింతంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రైతులకు డ్రోన్ ద్వారా నిర్వహించే భూముల రీసర్వేపై అవగాహన కల్పించారు. దశాబ్దాల కాలంగా భూవివాదాలతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్న రైతులు భూముల రీసర్వేతో ఆ సమస్యల నుంచి శాశ్వతంగా విముక్తి పొందవచ్చునని తెలిపారు. అనంతరం గ్రామ ఎఫ్ఎంబీ మ్యాప్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగుల శిబిరంలో 65 మంది గుర్తింపు


పరికరాల కోసం నమోదు చేయించుకుంటున్న దివ్యాంగులు

లింగపాలెం : జిల్లా దివ్యాంగుల పునరవాస కేంద్రం ద్వారా ఆడియోలజీ, సైకాలజీ, ఫిజియోథెరపీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో లింగపాలెం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఫిజియోథెరపిస్ట్ జి.రాంబాబు దివ్యాంగులను పరీక్షించి పరికరాలకు అవసరమైన వారిని గుర్తించారు. 65 మంది దివ్యాంగులను పరికరాలకు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కె.నాగరాజు, కంబయ్య, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పోలవరం డివిజన్
9951602915 (పోలవరం)
9505508399 (చింతలపూడి)
Office mail : tpgadvt@gmail.com